క్లుప్తంగా

డీఎస్పీకి సన్మానం



డీఎస్పీని సన్మానించిన నాయకులు

నారాయణఖేడ్: ఖేడ్ డీఎస్పీగా ఉద్యోగబాధ్యతలు స్వీకరించిన జె.వెంకట్‌రెడ్డిని ఆదివారం డీఎస్పీ కార్యాలయంలో ప్రజా సంఘాల నాయకులు సన్మానించారు. ఖేడ్ సీపీఎం కన్వీనర్ చిరంజీవి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొటారి నర్సింహులు, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కాన్షీరాం, గణపతి, శంకర్, పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ

సంగారెడ్డి టౌన్: తెలంగాణ స్కిల్ డెవెలప్‌మెంట్ సెంటర్ ఫర్ నర్సస్ ఆధ్వర్యంలో ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్టు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సైదులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాలు యువతీ యువకులు అర్హులని పేర్కొన్నారు. పదోతరగతి లేదా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9000084085, 9948406892, 7981789044 నెంబర్లపై సంప్రదించాలన్నారు.

మోదీతోనే దేశాభివృద్ధి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): ప్రధాని మోదీతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీజేపీ జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, నియోజవర్గ కోఆర్డినేటర్ గోదావరి అంజిరెడ్డిలు అన్నారు. ఆదివారం సోలక్ పల్లిలో మండల బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, దేవేందర్ గౌడ్, లక్ష్మణరావు, సాయికుమార్, వీరేశ్ చారి పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్ కోలుకోవాలని పూజలు



పూజలు నిర్వహించిన దృశ్యం

సదాశివపేట (సంగారెడ్డి): రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్ కోలుకోవాలని ఆదివారం ఈశ్వర మార్కండేయ మందిరంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నలుగురికి కోవిడ్ టెస్టులు

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం నలుగురికి కోవిడ్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగెటివ్ వచ్చినట్లు వైద్యసిబ్బంది మనోహర్ తెలిపారు.

నగర సంకీర్తనకు భారీ స్పందన



నగర సంకీర్తనలో భక్తులు

జహీరాబాద్ టౌన్: శాంతినగర్‌లో ఆదివారం నిర్వహించిన నగర సంకీర్తనకు భారీ స్పందన వచ్చింది. తెల్లవారు జామున శాంతినగర్‌లో భజనలు చేస్తూ కీర్తనలు ఆలపిస్తూ ప్రదర్శన నిర్వహించారు. శాంతినగర్ ప్రాంతంలో పాదయాత్ర చేస్తూ భగవంతుడి నామస్మరణ చేశారు. నిర్వాహకులు భక్తులకు అల్పాహారం అందజేశారు.

చర్చి ప్రారంభం



ప్రారంభిస్తున్న ఎంపీపీ శైలజా శివశంకర్

మునిపల్లి(అందోల్): నూతనంగా నిర్మించిన చర్చిని ఆదివారం ఎంపీపీ శైలజా శివశంకర్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, సర్పంచ్ విశ్వనాథం ప్రారంభించారు.



రామచంద్రాపురం(పటాన్‌చెరు): జయంతిలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జోగిపేట(అందోల్): బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే క్రాంతికిరణ్



జహీరాబాద్: జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మాణిక్ రావు



కల్హేర్(నారాయణఖేడ్): విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి

నేటి తరానికి స్ఫూర్తిప్రదాత ఛత్రపతి

పటాన్‌చెరు: నేటి యువతరానికి స్ఫూర్తి ప్రదాత ఛత్రపతి శివాజీ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రయాణ ప్రాంగణం ఎదుట స్వామి వివేకానంద విగ్రహం పక్కన శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేశ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అఫ్జల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో..

జహీరాబాద్: ఛత్రపతి శివాజీ మహరాజ్ అంకిత భావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆదర్శ పాలనగా నిలిచాయని ఎమ్మెల్యే కె.మాణిక్ రావు అన్నారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షుడు ఎస్.గిరిధర్ రెడ్డి, సామాజిక ఉద్యమకారుడు దిల్లీ వసంత్, గుండప్ప, విజయ్ కుమార్, మహంకల్ సుభాష్, ఉత్సవ కమిటీ సభ్యులు వంశీ గౌడ్కే, మేఘనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

జోగిపేటలో..

జోగిపేట(అందోల్): శివాజీ విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆదివారం జోగిపేటలోని ఫైర్ స్టేషన్ సమీపంలో శంకుస్థాపన చేశారు. భజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో ఎమ్మెల్యే బైకు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జి.మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కల్హేర్‌లో..

కల్హేర్(నారాయణఖేడ్): శివాజీ అడుగుజాడల్లో నడవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలిపారు. కృష్ణాపూర్‌లో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రాంసింగ్, జెడ్పీటీసీ నర్సింహారెడ్డి, సర్పంచ్ క్రిష్టారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణాగౌడ్, పాల్గొన్నారు.

ఘనంగా శివాజీ జయంతి

పటాన్‌చెరు టౌన్: ఛత్రపతి శివాజీ గొప్ప సాహస వీరుడని, నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలో యువసేన ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. వాడవాడలా బైక్ ర్యాలీలు తీశారు. శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండల కేంద్రాల్లో నిర్వహించిన ర్యాలీల్లో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివాజీ మహరాజ్‌కీ జై అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు.



పటాన్‌చెరు టౌన్: ర్యాలీలో ఓబీసీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్



ఝరాసంగం(జహీరాబాద్): జెండా ఆవిష్కరణలో సర్పంచ్, నాయకులు



హత్నూర(సంగారెడ్డి): జయంతి నిర్వహిస్తున్న నాయకులు



జహీరాబాద్: ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు



నారాయణఖేడ్: పట్టణంలో శోభయాత్ర



రామచంద్రాపురం(పటాన్‌చెరు): బైక్ ర్యాలీలో అంజిరెడ్డి



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

పేదల సంక్షేమానికి కృషి

జోగిపేట ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

జోగిపేట(అందోల్): అందోలు మండలానికి చెందిన 13 మందికి రూ.5లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జి.మల్లయ్య, ఎంపీపీ అధ్యక్షుడు జి.బాలయ్య, బీఆర్ఎస్ నాయకుడు ఎం.బిక్షపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, ఎర్రారం సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం

ఆకట్టుకున్న బండ్ల ప్రదర్శన

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని సోమేశ్వరాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బండ్లను ఊరేగించారు. ఆదివారం సోమేశ్వరాయంలో నిత్యపూజలతో పాటు సాయంత్రం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఎడ్లబండ్లను ఆలయం చుట్టూ తిప్పి మొక్కులు చెల్లించుకున్నారు. సర్పంచ్ రాజిరెడ్డి, ఉపసర్పంచ్ జీవన్, సొసైటీ వైస్ చైర్మన్ నగేష్, ఉత్సవ కమిటీ సభ్యులు రమేశ్‌గౌడ్, లక్ష్మాగౌడ్, బాబు, కుమార్, వెంకట్ తదితరులున్నారు. అలాగే మండలంలోని రుద్రారం సంగమేశ్వరాలయం వద్ద బండ్లను ఊరేగించారు. మండల కేంద్రంలోని సోమేశ్వరాలయం బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట హవేలిఘనపూర్ ఎంపీపీ నారాయణరెడ్డి, సర్పంచ్ రాజిరెడ్డి, ఉపసర్పంచ్ జీవన్, మాజీ ఏఎంసీ చైర్మన్ నరేందర్, రంగారావు, శంకరయ్య, రాజసింగ్ తదితరులు ఉన్నారు.

చేగుంటలో..

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల శివాలయాల్లో ప్రత్యేక పూజలు ఉత్సవాలు నిర్వహించారు. రాంపూర్ అగ్రహారం శివాలయంలో శివుడికి అన్నపూజ నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్, నాయకులు విశ్వేశ్వర్‌రావు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



పెద్దశంకరంపేట(మెదక్): కొప్పోల్ ఆలయంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

నర్సాపూర్ రూరల్: మండలంలోని పెద్దచింతకుంటలో దుర్గామాత జాతరలో భాగంగా ఘనంగా బండ్లు ఊరేగించారు. దుర్గామాత ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారికి ఒడి బియ్యం పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ సర్పంచ్ శివకుమార్, ఉపసర్పంచ్ నాగరాజ్, వార్డు సభ్యులు, జాతర నిర్వాహకులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని కొప్పోలు ఉమా సంగమేశ్వర దేవాలయానికి భక్తులు పోటెత్తారు. పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. ఆకట్టుకున్న బండ్ల ప్రదర్శన

మహాశివరాత్రి పురస్కరించుకొని జాతర ఉత్సవాల సందర్భంగా ఆయా గ్రామాల నుంచి ఎడ్లబండ్లను భక్తులు అందంగా అలంకరించి ఆలయం చుట్టూ ఊరేగించారు ఎస్ఐ బాలరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన ఉమామహేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శివపార్వతుల కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. రెండు రోజుల ఉత్సవాల్లో భాగంగా వేద పండితుడు శాస్త్రుల వామనశర్మ ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. అలాగే గోమారంలోని గుట్టపై కొలువైన పురాతన రామేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం చేశారు. ఈ పూజ మహోత్సవంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ధర్మకర్త వేణుగోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అశోక్‌గౌడ్, పైడి శ్రీధర్ గుప్తా, లాయక్, విరేశ్, లక్ష్మీనర్సయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చండూర్ రామలింగేశ్వరస్వామి ఆలయం ఉత్సవాలు రెండోరోజు కొనసాగుతున్నాయి. ఆదివారం జాతరలో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదానంలో భారీ ఎత్తున భక్తులు హాజరయ్యారు. సాయంత్రం గ్రామస్తులు తమ ఎద్దులను, బండ్లను అందంగా అలకరించి, గ్రామం చుట్టూ ఎడ్లబండ్లను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



చిలప్‌చెడ్(నర్సాపూర్): ఎడ్లబండ్లను ఊరేగిస్తున్న భక్తులు



శివ్వంపేట(నర్సాపూర్): పూజలు నిర్వహిస్తున్న మదన్‌రెడ్డి సునీతారెడ్డి,



చిన్నశంకరంపేట(మెదక్): పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి



శివ్వంపేట(నర్సాపూర్): దుర్గమ్మ ఉత్సవాల్లో ఎంపీపీ, ప్రజా ప్రతినిధులు



రామాయంపేట(మెదక్): జాతరలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

నల్లపోచమ్మదేవి ఆలయంలో పూజలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్లపోచమ్మదేవి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈఓ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పురోహితులు శివప్ప, రాజేష్ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పూజలు చేశారు.



పూజలు చేస్తున్న భక్తులు

ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళం అందిస్తున్న దృశ్యం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలోని శ్రీరాయగిరి వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కోసం తన తండ్రి జ్ఞాపకార్థం కొడుకు రూ. 30,120 విరాళం అందజేశారు. వెల్మకన్న పాఠశాలలో కొన్నేళ్ల పాటు దివంగత పొట్టిపల్లి వీరసంగయ్య హిందీ పండిత్‌గా విధులు నిర్వర్తించారు. అతని జ్ఞపకార్థం అతని కొడకు అశోక్ ఆలయ అభివృద్ధికి రూ. 30,120 విరాళాన్ని ఆలయ భక్తమండలి సభ్యులకు అందజేశారు.

అంబేడ్కర్ చరిత్రను తెలుసుకోవాలి



భూమిపూజ చేస్తున్న నాయకులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): నేటి యువత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చరిత్రను తెలుసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బస్వాపూర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ మహనీయుల చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. పట్టణంలో త్వరలో అంబేడ్కర్ విగ్రహన్ని ఆవిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మమత, ఆత్మ చైర్మన్ రంగారెడ్డి, ఎస్ఐ కృష్ణమూర్తి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు నరేష్, వీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

వైభవంగా భద్రప్ప స్వామి జాతర

కల్హేర్(నారాయణఖేడ్): కల్హేర్‌లో భద్రప్ప స్వామి జాతర ఆదివారం వైభవంగా నిర్వహించారు. జాతర సందర్భంగా పోలేరమ్మకు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాండ్ల లచ్చవ్వ, ఎంపీటీసీ సంగప్ప, పీఏసీఎస్ చైర్మన్ గంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహాగౌడ్, పాల్గొన్నారు. ఇందిరానగర్‌లో దుర్గమ్మ జాతర: ఇందిరానగర్‌లో దుర్గ భవానీ మాత జాతర ఘనంగా నిర్వహించారు. దుర్గమ్మకు బోనాలు సమర్పించారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రాంసింగ్, ఎంపీపీ గుర్రపు సుశీల అంజయ్య, జెడ్పీటీసీ నర్సింహారెడ్డి, సర్పంచ్ కిష్టారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణాగౌడ్, గుర్రపు జలేంధర్, ఉప్పరి అంజయ్య సాగర్ పాల్గొన్నారు.



కల్హేర్(నారాయణఖేడ్): దుర్గ భవానీ మాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

గుంతలను పూడ్చండి

దుబ్బాక: దుబ్బాక – హబ్సీపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలు వాహనదారులకు ఇబ్బందికరంగా మారాయి. గుంతలు పూడ్చాలని ఎన్ని సార్లు కోరినా అధికారులు పట్టించుకోవడంలేదు. రాత్రి సమయంలో గుంతలు కనబడక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రాణ నష్టం జరుగక ముందే గుంతలను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.



దుబ్బాక-హబ్సీపూర్ రోడ్డులో ఏర్పడిన గుంతలు